# పొద్దునే లేచి ముఖం చూ

తెల్లవారుఝామున అయిదుగంటలకి, అలవాటుప్రకారం సుబ్బమ్మగారు ప్రక్కమీంచి లేచి స్నానానికని బయటకొస్తోంది...

ఆ సమయానికి—కమల కూడా యివతల గదిలోనుండి వచ్చింది. ఎప్పుడూ అంత వేగిరం లేవకపోయినా, ఆ నాడు తెలివి వచ్చేసింది. మరి నిద్రరాక లేచి వస్తోంది.

ఇక సరిగ్గా అదే సమయానికి, చంద్రం కూడా తనకేదో పనివుండి తయారవడానికని-లేచి మొహం కడుక్కొని కాలకృత్యాలు తీర్చుకుందికని బయటకు వస్తున్నాడు...

చీడీకి తగిల్చిన బెడ్‌లైటు గుడ్డికాంతి-తెలతెలవారుతూన్న వెలుతురులో కలిసిపోతుంది. యీలాటి వెలుగు నీడల్లో...అకస్మాత్తుగా అనుకోకుండా, ముగ్గురూ తారసిల్లడం,...ఒకరి మొఖాలు ఒకరు చూసుకోడం తటస్థించింది-అయితే ఎవరెవరు ఎవరెవరి ముఖాలని మొట్టమొదటిక్షణంలో చూసుకున్నారో అది వారికే తెలియాలి!

ఈ సంఘటనవల్ల-చూసుకోడం జరగ్గానె ఏదో సందేహం. ముగ్గుర్లోనూ క్షణంలో పుట్టి, చప్పున వెనక్కి తగ్గారు. ఆ జంకడం వారికి తెలియకుండానే...జరిగిపోయింది... ముగ్గురూ కూడా...తమలో-'నిద్ర లేవగానే యీ ముఖం చూశానే'...అని... తప్పకండా అనుకున్నారు. అందుచేతే వెంటనే బయటకు రావడానికి సందేహించారు. మళ్ళీ అంతట్లోనే-తిరిగి ఆ విధంగా వెళ్ళి పడుక్కుంటే ఎదుటివా రేమనుకుంటారో అన్న మొహమాటంవల్ల, ఆ సందేహాన్ని కనబడనివ్వకండా...మామూలుగానే...ఏమీ అనుకోనట్టుగానే - ఎవరి మానాన్ని వారు తలలు వంచుకొని - ఎవరి పనిలోకి వారు వెళ్ళేరు.

తిరిగి వెళ్ళి పడుక్కొని, తరవాత లేస్తే, ఆ ప్రభావం పోతుందని, ఏమీ ఫరవాలేదని అనుకొని కొందరలా చేస్తుంటారు. కాని చూసేయటం - జరిగిపోయిందా లేదా? వెళ్ళి పడుక్కుంటే, కాలదోషం పడుతుందా? ... జరిగేదేదో జరక్క తీరదు... అని వీళ్ళు అనుకున్నారు. కాని ఆ పిచ్చి నమ్మకం మాత్రం, ఆక్షణంలో ముగ్గుర్లోనూ అనుకోకుండా కలిగింది ... ఆ వెంటనే— ఏమిటి! యీ పిచ్చినమ్మకం? మొఖం చూస్తే ఏమౌతుంది? చాదస్తుల్లా యీలాటివి నమ్మడమా! అంతా భ్రమ అని అనుకున్నారుగాని...మనసుల్లో మాత్రం రోజల్లా ఏమౌతుందో! ఎలా గడుస్తుందో! అని పీడిస్తూనే వుంది, ఆ అనుమానం.

* * *

చంద్రం గుమ్మందిగి బయటకి నడవగానే-పడాలుమని—కాలినిరాయి ముద్దులాడింది, కాలిబ్రొటనవేలిబొట్టు బ్రద్దలయి గోరు, మొసలినోరులా, తెరుచుకుపోయింది. 'అమ్మా' అని కూలబడిపోయినాడు ... ఒక్కసారి ప్రాణంపోయినంతపని అయింది... నెత్తురు కట్టడం లేదు...అంత బాధలోనూ కూడ ... అతనికి స్ఫురణకి వచ్చింది...'మా పెట్టింది రాత! ఛా ఖా! వృత్తి సేపోతుందా! అయినా లేవగానే వానిముఖం చూశాను! ఇక్కడితో వూరుకుంటే వుంది దారి!' అని అనుకొని కాలికి గుడ్డచుట్టుగొని, కాస్త తెప్పరిల్లి తిరిగి వెళ్ళిపోయినాడు...


కమల ముఖం కడుక్కొని స్నానాలగదిలోంచి వస్తాంటే చీర కొంగు తలుపు తగులుకొని, చర్‌మని చిరిగిపోయింది, మూరెడు మేర!...


"చ్చొ...చ్చొ...చ్చొ... ఖర్మ... యింకా నెల్లాళ్ళు కాలేదు.. కొని...నిక్షేపంలాంటిచీర...ఇలా అయిపోయింది!" అని విసుక్కుంది. ఆ వెంటనే...అవును నిద్ర లేవగానే ... విధవముండముఖం చూశాను మరేమవుతుంది!" అని అనుకుంది.

ఇంక సుబ్బమ్మగారిసంగతి, ఆమె విధవే

★ ద్వివేదుల సో

అయినా జాతువుంది...చాదస్తం, ఆచారం, కూడా కద్దు. ఆవిడ స్నానంకానిచ్చుకొని.. పొయ్యిఅంటిద్దామని...కిరసనాయిలు తెచ్చి బొగ్గుల్లో పోయబోయింది...అదేం ఖర్మమో గాని...చేయిజారి సీసాపాళంగా తుబుక్కున క్రిందబడింది. యిల్లువళ్ళు అంతా గుప్పుమని కంపుకొట్టేసింది ... అది దేంచేస్తుంది!... "అయ్యో! యిదేమిటి ప్రొద్దుటే!" అని అనుకుంది. అంతటితో వూరుకుండా అప్పే





# ఎవరి మొహాన్నో!

లేదు ఆవిడకూడా ఇది మరేంకాదు లేచినవేళావిశేషం చూచిన ముఖ విశేషం." అని అనుకుంది తనలో

ఇక్కడే వుంది చిన్నవిశేషం .. చూశారూ వెధవముండలుగాని ఇంకెవరయినా యిలాటి—చూడరాదు అనిచెప్పిన వారినిచూసి పైవారు ఎలాభావిస్తారో . అలాగే వీరినిచూసినపుడు వారూ అనుకుంటారు .. వారికి వీరు శకునాలు అయితే

మనాథశాస్త్రి ★

వీరికి వారు శకునాలు

ఇటువంటి నిదర్శనాలు ముగ్గురికీ, ప్రత్యక్షంగా జరిగాక, వారు లేచి చూచిన ముఖ విశేషంవల్లనే యిలా జరుగుతున్నాయని నిశ్చయపడ్డారు ఇంకేం జరగనుందో అని బితుకుబితుగ్గావున్నారు

* * *

చంద్రం ఆఫీసుకి గబగబావెళ్లాడు అంత తొందరగా వెళ్ళినా అరఘంట లేటయి పోయినాడు రోజూ రాని హెడ్ క్లర్కు, అప్పటికప్పుడే—భూతంలా వచ్చి కూర్చున్నాడు. 'ధృవనక్షత్రంలోనే వాడూ లేచినట్టున్నాడు వీడిదుంపతెగా!' అని అనుకున్నాడు చంద్రం.

చంద్రం లోపలికి వెళ్ళగానే;

"ఇప్పుడా తీరుబడిఅయింది? రోజూ యిలాగే జరుగుతోందన్నమాట! కొత్త మెత్తనయితే, గుఱ్ఱం మూడుకాళ్ళతో పరుగెట్టదూ మరి!.. అన్నిపనులూ పనిలోకి వచ్చినతర్వాతే జరుపుగోవాలి! బజారులు చెయ్యాలి! విశ్రాంతి కావాలి! కాఫీలు, టిఫిన్లకి, యిందులోనే టైము కావాలి! గంటలకొద్దీ లేటు రావాలి! మళ్ళీ టైము అయేసరికి ఒక్కనిముషం ఎక్కువ వుండమంటే వీల్లేదు! కానీండి ఏమయినా అంటే. నే చెడ్డవాణ్ణి!" అని అన్నాడు హెడ్ క్లర్కు.


"ఎంత మాటన్నావురా! బధిరాంధక శవమా!" అనుకొని "లేదండి! వస్తుంటే కాలికి దెబ్బతగిలింది ఇదుగో. అంచేత" అని చూపబోయినాడు, చంద్రం.

"అవును, ఏదో ఒకకారణం అందులోనూ ఇవాళ ఆఫీసరు వస్తాడు . అని కదా! నేను వచ్చి. కూర్చున్నది! ఆ మాత్రం బాధ్యత వుండొద్దూ! ఉదయం లేచి ఎవరిమొఖం చూశానో! యింకా నయం యీపాటికి దిగబడలేదు—వస్తే నీకూ నాకూ, వాయిద్యాలు మోగేవి!" అని అన్నాడు ఆ హెడ్ క్లర్కు ఎవరి మొహం చూశాను చెప్మా అని జ్ఞాపకం తెచ్చుకుంటూ.

అది వినగానే చంద్రానికి జ్ఞాపకం వచ్చింది.

"అవును నేనూ అలాగే ఒకరిమొఖం చూడబట్టే యింతవరకూ వచ్చింది, లేకపోతే బాగానే వుండేది ఆఫీసరు వస్తాడనికదా! వాడు అంతవేగిరం వచ్చేడు. లేకపోతే తను మాత్రం వస్తున్నాడా! అయినా ఆఫీసరు వస్తాడని తనకేంతెలుసును! ఇంతకీ. లేచి చూచిన మొహం విశేషం ఇది. అతనితోవాదించినా ఏం లాభం . అని అనుకొని వూరుకున్నాడు.

"ఉద్యోగం అయేవరకూ నానాగడ్డి కరచి నానావాళ్ళనీ ఆశ్రయించడమున్నూ. ఉద్యోగం అయేక, ఈ విధంగా ఖాతరు లేకండా నాకేం! అన్నట్లు వుండడమూ.



"ఇంతమంది రిటైర్ అవుతున్నారుగాని . నీకని విరగడపడంలేదు బాబూ!" అని కళ్లుమండి అనుకున్నాడు చంద్రం.

అదిమొదలు 'ఇదేమిటిలా అవుతూంది. ప్రతీదీ!' అనే ఆలోచన అతడికి పట్టుకుంది. దానితో ఖుర్రసమంగా పనిచేయక, చిన్న చిన్న పొరపాట్లు డ్యూటీ జరుగుతున్నంత సేపూ జరుగుతూనే వున్నాయి పొరపాటు జరిగినప్పుల్లా.. "ఆముఖం చూడ్డంచేతనే ఇలా జరిగింది" అని అనుకుంటూనే వున్నాడు.

మళ్ళీ వెంటనే—ఆమె మొఖం చూడబట్టి ఇక్కడితో సరిపోయిందేమో! లేకపోతే— ఆ ఆఫీసరే ముందరవచ్చి చూస్తే ఏమయేది! అనికూడా అనుకున్నాడు. అనుకున్నా... మరో అనుమానం వెంటనే తోచింది. అసలు ఆముఖం చూడకండా వుంటే, ఆలస్యమూ జరగదేమో! ఆ ఆఫీసరూ రాడేమో! అని కూడ అనుకున్నాడు

ఈ విధంగా అతనికి పరిపరి విధాల ఆవిషయమై ఆలోచనలు పోతున్నాయి . ఆ ఆలోచనలని కట్టలేకండా వున్నాడు, అందుకతనికే ఆశ్చర్యంవేసింది

ఆ యింతలో ఆఫీసరు పర్యవేక్షణకి వచ్చాడు. అందరూ లేచి మర్యాద చూపారు ఆ ఆఫీసరేదో హెడ్ క్లర్కునడిగి, వెళ్లిపోడానికి తిరిగేడు, అందరూ వేయి వేయి దేముళ్లకి మొక్కుకున్నారు. అతనికంట ఏమీ పడనందుకు. కగటువంటి వంటి ఆయన దృష్టి పథంలో తాము కనబడనందుకున్న 'లేచి ఎవరిమొహం చూశామో బతికి బయటపడ్డాం!' అని అందరూ నిబ్బరపడ్డారు

వెళ్లిపోతూ వెళ్లిపోతూన్న ఆఫీసరుదృష్టి. దురదృష్టవశాత్తూ . ద్వారంప్రక్కనే కూర్చున్న. . చంద్రంమీద పడింది పిల్లికి ఎదురుగా తారసపడిపోయి . బిక్కమొహంవేసి బితుకు బితుకుమనే ఎలక



# ★ పొద్దున్నే లేచి ఎవరిమొహం చూశానో! ★

బిల్లలా నోరు ఆవలించేశాడు మన చంద్రం.

"నీ యూనిఫారం ఏదీ!" అని పిడుగులా అడిగాడు ఆ ఆఫీసరు,

చంద్రానికి అది విన్నాక జ్ఞాపకానికి వచ్చింది.—ఆ యూనిఫారం సంగతి.— అలవాటుప్రకారం వచ్చేశాడు చేతులూపుకుంటూ... అయినా ఆఫీసరు వస్తాడని ఎవడికి తెలుసు? వచ్చినవాడు, తెలియచెప్పొద్దూ. అంత సడన్‌గా ఏ ఆఫీసరూ రాకూడదు. వస్తే ఇలాటివి అడక్కూడదు ఎప్పుడూ నామకానికి యూనిఫారం తెచ్చి కుర్చీకి తగిల్చేస్తున్నారుగా! అవేం తొడుక్కుండికి పనికిరావాలా?. పోనీ ఆలస్యంగా వచ్చావని అడిగిని ఆ హెడ్‌క్లర్కు. వాడి బుర్ర ఏదీ అంట? వాడేనా అడగొద్దూ!.. అడిగితే, వెంటనే తెచ్చుకుందునే... వచ్చిందిరా గొర్రి! అనుకున్నాడు! ఏమీ జవాబు చెప్పకండా తప్పు చిప్పుకున్నట్టు తలొంచుకొని నిలబడి వూరుకున్నాడు "నామీదే పడాలి! నీ దృష్టి! యింతకీ. ఆ ముఖం లేవగానే చూశాను! ఎవరిని అని ఏంలాభం?" అని అనుకున్నాడు.

"ఇదీ క్రమశిక్షణ," అని ఆ హెడ్‌తో అంటూ "ఇంకమీద జాగ్రత్తగా వుండాలి! ఇది నౌఖరీ! నువ్వు వుత్తి పుణ్యానికి చేయలేదు కాబట్టి—నిబంధనలకి—నీ డ్యూటీ అంతకాలం లొంగివుండాలి!" అని చెప్పి... వెళ్లిపోయినాడు.

తనలో కూడా తప్పువున్న హెడ్ మాత్రం గుడ్లగూబలా 'తర్వాత చెప్తాను!' అన్నట్టు ఇతడివైపు చూస్తున్నాడు.

చంద్రానికి తెలుసు పొరపాటుకు ప్రాయశ్చిత్తంగా రెండు రూపాయిలు జరిమానా తప్పదని ..

ఆఫీసరు వెళ్లగానే ..

"అనుకున్నంత చేశావోయ్! నా పరువు తీశావు! ఛా!" అని చీదరించుకున్నాడు హెడ్‌క్లర్కు "లేవగానే ఎవరిమొహం చూశావోయ్! ఇవాళ" అని పరామర్శించేరు తోటి క్లర్కులు.

చంద్రం మరోసారి తను ఉదయాన్ని లేవగానే చూచినమొఖం జ్ఞాపకం చేసుకొని తలకంచుకు ఊరుకున్నాడు.

ఇహ ఆనాడల్లా అలా జరక్క తప్పదని—తను భరించక తీరదని అనుకున్నాడు మొత్తం మీద ఆఫీసుపని అయిపోయింది. యింటికి వచ్చేద్దామని గబగబా వచ్చేస్తున్నాడు. వచ్చేస్తుంటే మధ్య దారిలో నలుగురు స్నేహితులు ఎదురయినారు; 'ఓహో! అంటే— ఓహో!! అనుకున్నారు కాని చంద్రానికి మాత్రం ఆ వేళకి ఉత్సాహంగా లేదు, వాళ్ళతో ఆట్టే సేపు మాటాడాలని కూడా లేదు అసలు వారు ఆ సమయంలో కనబడి పలకరించడమే ఇష్టంగా లేదు ఆఫీసులో గొడవలు, ఆలోచనలు, వీటివల్ల బుర్ర వేడెక్కిందేమో ఇంటికి వేగిరం పోయి నిర్మలంగా కూర్చుందామని అనుకున్నాడు కాని వీళ్లు వీడల్లా తగిలేరు. ఇంక ఆ స్నేహితు లెలాటి వారు! అంతసుఖువుగా వదిలేఘటాలు కారు వారిని చూడగానే 'హతోస్మి' అనుకున్నాడు

"ఏమిట్రా సంగతి? ఎక్కడా దర్శనాల్లేవే!" అని ఒకడు అడగ్గా.

"రావోయ్ అలా తిరిగివద్దాం! ఆఫీసు వదలగానే అంతవేగిరం ఇంట్లో ఎటెండెన్సు ఇవ్వక్కర్లేదులే!" అన్నాడు మరొకడు

'ఎక్కడికి వెళతాం లెస్తూ!' అని ఒక్సారి అన్నా. చంద్రం వెళ్లక తప్పలేదు ఎలా కాదనగలడు? వాళ్లు చాలాసార్లు తనతో తిరిగినవాళ్లు.

వెళ్ళి వెళ్ళి అందరూ ఒక హోటల్లో దూరారు చంద్రం గాభరాపడటం తప్పదు కదూ! ఫలహారాలయాక కాఫీలలోకి వచ్చారు. ఇక్కడే వాళ్ళని, వాళ్ల మొహాలనీ చూడవలిసింది ఎవరికి వారే అతి తాపీగా కాఫీ తాగడం మొదలెట్టారు ఒక బొట్టు పెదిమలకి అంటగానే ఉప్ అని పిల్చి క్రిందని బెట్టి వూదుకుంటూ 'అబ్బా వేడిరా!' అని మాటాడుతూ తాగుతున్నారు ఒకటికి నాలుగు సార్లు చల్లారబోసుకుంటూ తక్కినవాళ్ళ గ్లాసుల్లోని పరిమాణాలని పోల్చుకుంటూ తాగుతున్నారు ఎందుకంటె ఎవడయినా ముందుగా తాగేసి బిల్లు చెల్లిస్తాడేమో అని 'వీడు యింకా తాగుతున్నాడు కాబట్టి ఇవ్వలేదు. లేకపోతే యిచ్చేవాడే' అని అనుకుంటారు అనిన్ని వాళ్ళ ఊహ

కాని ఆఖరికి అందరికీ విసుగెత్తి 'లెండ్రా!' అని అనుకొని అందరూ ఒకసారే లేచారు ఇంక, పర్సులు అందరూ అతి తాపీగా తీయడం, జేబులు వెతికిన జేబే వెతకడం-పర్సులో చూసిన కవరె నాలుగుసార్లు చూడడం లేకపోతే మూతిరుమాలుతో తుడుచుకున్నట్టు, చిల్లర లేనట్టు—ఎవరితోనో కలిపించుకొని .. ఆ మాటల్లో వుండి ఈ బిల్లుసంగతి గుర్తించనట్టు ... ఇలా ఎవరికి వారు ఆలస్యంచేయడం ... వెనక్కి తగ్గుతూండడం చేస్తున్నారు. ఇదంతా ఎందుకూ బిల్లు చెల్లించడం తప్పుతుందనే. ఎ గయితేనేం అఖరికి...

'నీదగ్గిర వుందా! లేక నేతీసేదా!'— అని ఒకడు చంద్రాన్ని ఉద్దేశిస్తూ మహా ఖాతరులేకండా అడిగేడు ఏమిటో చంద్రం ఇచ్చేస్తున్నాడు కాబట్టి తను ఆగినట్టు.

చంద్రం అదివిని తబ్బిబ్బయినాడు ఎలా కాదనగలడు స్నేహితుడావిధంగా డొంక తిరుగుడుగా, పెద్దమనిషిలా తనని, బిల్లు చెల్లించమని చెబుతున్నపుడు కాదనగలడా! తనకి వాళ్లు ఎన్నిసార్లు ఇప్పించలేదు? ఏదయినా ఇంతేకదా?— ఒకరిదగ్గర ఏదయినా ఆశించామూ అంటే— వారికి మనం మొహమాట పడిపోక తప్పదు... అని అనుకొని అయిదురూపాయలు చెల్లించాడు. డబ్బిస్తున్నపుడు మాత్రం. "లేచిన వేళ! ఇలావుంది! ఆ ముఖం ఎంతచెడ్డది! ఒక్కొక్కరి ముఖంచూస్తే అంతే!" అని అనుకున్నాడు.

ఆ తర్వాత ఎవరితోవని వారు వెళ్ళిపోయినారు.

* * *

మరి సుబ్బమ్మగారిసంగతి ..., పొయ్యి అంటించేప్పుడు సీసా జారిపోవడం మొదలు వంటఅయేవరకూ, అన్ని .. చెప్పలేనన్ని సంగతులు జరిగేయి వెధవ అగ్గిపెట్టె అరఘంట తంటాపెట్టె దొరికింది .. అంత అవర్ధం ఏమిటోగాని... అడుగడుగునా మనిషి తిసువుకుని పోయింది. ఆ పొయ్యి ఒక ఘంటకి గాని అంటుకోలేదు వేరే బొగ్గులు వేదామంటే నిండుకున్నాయి పోనీ కట్టెలంటించవచ్చు అనుకుంటే— పచ్చి ముద్దలు ఎలాగో వాటినే అంటించి ముక్కంట, కళ్లంటా, గంగా భాగీరథులు స్రవించుతూవుంటే పాపం ఆ గంగా భాగీరథి ఎలాగో కష్టపడి వంటకి కూర్చుంది.

చంద్రానికి తొలిసారి కాఫీ ఇచ్చినపుడే అందులో పంచదార మరచిపోయింది. అడిగితే జ్ఞాపకంవచ్చింది. బియ్యంలో తగినన్ని నీళ్లుపోయడం .. రోజూ అలవాటయినా మరిచిపోవడం చేత అన్నం ,అటు గంజిదిగక...యిటు అత్తెసరుగాక ఏడవలేక నవ్వేవాడి మొఖంలా తయారయింది అంత అనుభవశాలి అయి, వంటలో దిట్టఅయిన ఆమెకి యిలాగయితే ఎంత చిన్నతనం!

ఉదయం పదిగంటల లోపునా నాలుగుసార్లు ఆ చల్లో చలినీళ్లతో స్నానం చేయవలసి వచ్చింది. శ్రేష్ఠంగా మడికట్టుకుంటే, పిల్లడు ముట్టేసుగున్నాడు. రెండోసారి అంటులగిలేసింది. ఇలాగే నాలుగుసార్లూ అయింది ఆఖరికి తడిగుడ్డతోనే వుండిపోయింది. వెధవ్వై మడికూడా లేకపోతే— ఎలా? అవొక్కటే వాళ్లకి కొవ

వరకూ మిగిలేది ఈ మడికి, — చిన్న పిల్లలకి అసలు పడదు. మడికట్టుకుంటే చాలు, ఎలాగో తగిలేస్తారు! మడి బట్ట ఆరవేస్తే అటువయిపు మరి చూడకూడదు! చూశామా అంటే అది ఎలాగో అలాగ మైలపడిపోయే వుంటుంది.

ఈ విధంగా ఆ రోజల్లా ఆమెకి పొరపాటు జరగని పని లేదు. అందుచేత ఆ రోజల్లా విసుక్కుంటూనే వుంది విసుగువల్ల చికాకు, చికాకుచేత కోపం, దానితో మతిమరపు, మరపువల్ల పొరపాట్లు లావయినాయి అయితే సుబ్బమ్మగారికి అందుకు కారణం తెలుసు — అంచేత అలా జరిగిన ప్రతి నిముషం ... "ఎవరి మొహం చూశానో . లేవగానే చూశానుగా వూరికే విడుస్తుందా!" అని అనుకుంటూనే వుంది

* * *

ఇహ మిగిలింది కమల — ఆమెకి ఒక్క చీర చిరిగిపోడం తప్పించి రోజల్లా మరేమీ అనుకొనే పాటి జరగలేదు జరగలేదని ఆమె సంతోషపడుతూనే వుంది. కాని ఆఖర్న భోజనాలయాకమాత్రం . చిన్న జట్టీ వచ్చింది. ఇంక నిర్భయంగా రోజు గడిచేసింది అనుకొనేటప్పటికి, అనుకున్న అనుమానం నిజమయినట్టుంది చూచిన మొఖ విశేషం వృధా పోనట్టుంది

చంద్రం ఆఫీసులో పడిన గొడవ, దారిలో తగిలిన జరిమానా వీటితో అతిచికాగ్గా ఇంటికి వచ్చాడు. రాగానే ఆలోచనలో పడిపోయినాడు — అలాగే ఎవరితోనీ మాటాడకుండా విచారిస్తున్నాడు

కాలం గడిచిపోవాలంటే అన్నిటికన్నా గొప్ప అలవాటు ఆలోచన. ఆలోచిస్తూంటే కాలం తెలియదు కొందరికి ఆటలవల్ల, కొందరికి — తిరగడంవలన, కొందరికి చదవడంవల్ల, మరికొందరికి పనులవల్ల, ఇలాటి అలవాట్లు వ్యాపకాలు వలన కాలం సులభంగా గడిచిపోతుంది ఇంకొందరికి నిద్రవల్ల కూడా గడిచిపోతుంది కళాకారులకి వారు కళకోసం చేసే కృషివల్ల సరిపోతుంది అలాగే కొందరికి ఆలోచనలవల్ల కాలంగడుస్తుంది. మరికొందరికి విచారంవల్లగాని, సంతోషంవల్లగాని, కలిగిన ఆలోచనలవల్ల కాలం తెలియదు. ఇవన్నీ ఇలావున్నా — కొందరు వారి వారి దీక్షలు తీరడానికి అనుకున్నది పూర్తికావడానికి, కాలం చాలడంలేదో! అని వాపోతూంటే ఇంకొందరు కాలం ఎలా గడుస్తుందా! అని బాధపడుతూంటారు ఇదంత చిత్రం.

ఇలాగే చంద్రం ఆలోచనలోపడి కాలం తెలిసికోకుండా వుండగా, కమల భోజనానికి పిలిచింది. అప్పుడు చైతన్యం వచ్చి వెళ్లాడు.

భగవంతుని ధ్యానించి, పరబ్రహ్మస్వరూపమయిన అన్నం మొట్టమొదట నోట్లో పెట్టగానే — అర్ధనారీశ్వరరూపంలా స్ఫురించింది ఎంచేతే సగం పలుకు సగం ముద్ద!

"ఇదేం ఇలాగుంది" అని అన్నా పొరపాటయి వుంటుంది అని లెక్కచేయలేదు కాని తరువాత ఒక్కొక్క పదార్థం తీసి రుచిచూస్తోవుంటే ఏముంది? ఒక్కటీ సవ్యంగా లేదు ప్రతి వంటకంలోనూ, ఏదో లోపం కూరలో కారం లావు! పులుసులో పుల్ల లేదు పచ్చడిలో పోపు లేదు . పోపులో మిరపకాయలు లేవు చారులో ఉప్పు లావు! ఈవిధంగావుంది. పాకకళ . అతనికి ఒక్కసారి అన్నపూర్ణ టపీమని జ్ఞాపకానికి వచ్చి జిహ్వ లాక్కుపోయింది ఈ వంటకాలు నాలికమీద పెడుతూంటే లాలాజలం ఇంకిపోయి నాలిక అతుక్కు లాక్కుపోతూంది

"ఏమిటయింది ఈరోజు ఇంత షడ్రసోపేతంగా నవరుచులూ ఓడుతున్నాయి పెళ్ళిచూపులకి వచ్చిన కాబోయే వియ్యాలవారికి పిల్లతాలూకు పాకకళ రుచిచూపించడానికి ఏ పెళ్లికూతురయినా వండిందా ఏమిటి?" అని అన్నాడు చంద్రం! హాస్యంగా

సుబ్బమ్మ అనుకుంటూనేవుంది తినేసరికి ఎలావుంటాయో ఏమంటారో అని ఒకరు చెప్పేవరకూ వేచివుండక, వండుతున్నప్పుడే రుచిచూసి, ఇప్పటి నవనాగరికుల్లా వండడం ఆమెకు చాతకాలేదు పాతకాలపుమనిషి .. తను చెప్పినట్టు వంటవినాలిగాని వంట చెప్పినటు తను వినదు అందుకే తను చేసిన వంట పాడుకాదని, అవడానికి వీల్లేదని, ఆమె ధీమా! కాని ఆ రోజు అలా అయినంతమాత్రంలో ఆమెచేతి వంటని ఎవరూ వేలెత్తిచూపలేరు ఆమె చేతిపాకం తింటే ప్రతివారూ 'ప్రాణం లేచివచ్చిందమ్మా!' అనవలసిందే! అయితే ఈనాడు ఎందుకలా అయింది మరెందువల్లాకాదు ఆనాడు ఆమె ప్రొద్దున్నే లేచి చూచిన ముఖ విశేషం అంతే అలాగనే ఆమె అనుకొంది.

"ఏమయిందిరా నాయనా! బాగులేవా?" అని అడిగింది సుబ్బమ్మగారు.

"ఏమిటో ఇవాళ నీ మనసు ఇక్కడ లేనట్టుంది. ఒక్కటీ నోటికెళ్లడంలేదు... అయినా ఉదయం లేచి ఎవరిమొహం చూశానో . ఎక్కడికి వెళ్లినా ఇలాగే అవుతూంది.. ఆఫీసులో జట్టి అవమానం . దారిలో అనుకోని ఖర్చు .. ఇక్కడ పోనీ . ఇంత రుచిగా, తిని హాయిగా పడుక్కుందామంటే-ఇలా అయింది ఇంతకీ ప్రొద్దున్న లేచిన విశేషం! అన్నీ అలాగే జరుగుతున్నాయి" అని అన్నాడు చంద్రం, మరి వుండబట్టలేక.

కమలకూడా రుచిచూసింది అనుమానం తీరక కాని, ఏదితిన్నా లోపలికి వెళ్లడానికి బదులు పైకి తోసుకువస్తూంటే . "ఔనండీ! నిజమే ఈరోజు మీ మనసు బావులేనట్టుంది!" అని అంది. అది విని చెబుదాం అని ఎంతో కాలంనుంచి వేచివున్నట్టు ఆత్రతగా.

"చెప్పకపోవడం ఏంగాని ఓర్రా! .. ఉదయంలేచి కుంపటి అంటించింది మొదలు యిప్పటివరకూ ఏదో ఒకటి యిలాగే అవుతూంది... లేవగానే ఎవరిమొహం చూసేనోగాని! యిలా ఎన్నడూ జరగలేదు! అంచేత అసలు నాకేం తోచలేదు. ఇవాళకి ఎలాగో ఎంగిలి పడండి! ఒక్కొక్కనాడు లేచిన ఘడియలూ — చూచిన మొఖాలూ అలాటివి! ఏం చేస్తాం!" అని సుబ్బమ్మగారు తనని లోన పీడిస్తున్న అనుమానాన్ని వుంచుకోలేక వెళ్లగక్కింది

ఆ మాటలు వినగానే కమలా, చంద్రం- ఒకరినొకరు గుడ్లుతేలవేసి చూసుకున్నారు. తర్వాత ఇద్దరూ-సుబ్బమ్మగారివయిపూ... సుబ్బమ్మగారు వీరిద్దరివయిపూ . ఏదో దాక్కున్న భావంతో-శ్లేషతో కూడిన అర్థంతో, రహస్యమయిన భావతో — గోప్యంతో కూడి అనుమానాస్పదమయిన చూపులతో తెలుసుకున్న సందేహాలతో... చూసుకున్నారు!

ఇదంతా ఒక్క నిముషంలో జరిగిపోయింది అంతే ఒకరినొకరు మరేం పృచ్ఛించుకోలేదు కాని అందరూ లోలోనమాత్రం 'ఏమనుకుంటున్నారో?' అని అనుకున్నా - అలాగనుకుందికి వారికి తాను - ఆ సంఘటనగురించి అనుకుంటున్నట్టూ, అది తనలో ప్రభావం చూపెడుతున్నట్టూ, తాను దానిని అనుభవిస్తున్నట్టు ఎదుటివారికి తెలియాలనే అలా అన్నారు. అలాగుకనక చేస్తే ఎదుటివారు తననిగురించి అనుకున్నా తనుకూడా వానిగురించి అనుకోక మానలేదుసుమా! అని చెప్పడానికే .. అదో సమాధానంగా మనసుకి పూరట కలిగిస్తుంది.

ప్రస్తుతం వారి మనస్తత్వాలు అలాగున్నాయి.

మొత్తంమీద అందరూ ఏదో కడుపులు నింపుకొని పడుకొనబోయినారు ... ఆ యింతలోనే కమల వంతు వచ్చింది ..

చికాకులు మరిచిపోదలచుకొని నిశ్శబ్దంగా పడుక్కున్న చంద్రాన్ని వెళ్ళి కదిపింది కమల:

"ఏమండీ! నే చెప్పింది తెచ్చారా?"

(56-వ పేజీ చూడండి)

## అదో రకం ఫాషన్

(35-వ పేజీ తరువాయి)

లాటిది దానిలో హాలాహాలాన్ని కూడా ఆణిచేసుకోవాలి-దావాగ్నిని సైతం ఇముడ్చుకోవాలి పైకి పొంగకూడదు అందులోనే వుంది అందం - ఆనంద మొహంలో నవ్వు మాటల్లో అమృతం ఆడడానికి సాటిలేని అలంకరణలు-ఆభూషణాలు ఏవో లేవనీ - ఎవరికో వున్నాయనీ—అవతలివాళ్ళు సుఖపడుతున్నారని, పనిచెయ్యాల్సివచ్చినే అనీ ఇలాటి పనికిమాలిన చెత్త సమస్యల్ని మనస్సులో పెట్టుకు సహజ సౌందర్యానికి చిహ్నమైన చిరునవ్వును తరిమెయ్య వద్దు సాధ్యమైనంతవరకు నలుగురిలో కలిసిమెలసి తిరుగుతూ నవ్వుతూ హాయిగా జీవితాన్ని సాగించటంలోనే వుంది గొప్పతనం పోయిన నిముషం మళ్ళీ రాదు. వచ్చేనిముషాన్ని వృధా చెయ్యకూడదు. సంతృప్తిగానవ్వుతూ, సంతోషంగా కాలంగడుపుతూ, అవతలివాళ్లను కవ్వించి నవ్విస్తూ సాగించే జీవితంలోనేవుంది అందం, ఆనంద కూడా అలా లేనివాళ్ళజీవితంలో అడుగడుగునా ఏడుపూ-అపకృతి—దుఃఖం అంతులేని ఆరాటమూ రగులుకుపోతూ దాని తాలూకు క్రీనీడ వాళ్ల మొహాల్ని కూడా కప్పేస్తుంటుందేమో!

★

## ఆడపిల్లల పెంపకం

(37-వ పేజీ తరువాయి)

అందరు బుగలు నొక్కుకుంటారు సరోజినీ దేవి కుమార్తె శ్రీమతి పద్మజా నాయుడు పశ్చిమ బెంగాల్ గవర్నరు గిరీ చెలాయిస్తోంది పెళ్ళికాకపోతే మాత్రం ఆవిడకేమి లోటువచ్చింది? మనదేశంలో ఇదొక విడ్డూర మయిందిగాని పాశ్చాత్యదేశాలలో స్త్రీలు చాలామంది ఆ జన్మాంతము అవివాహితలుగానే ఉండి పోతారట!

మనదేశంలో మాత్రం అలా ఉండిపోతే తప్పేమిటి? మన కుటుంబాలలో తల్లిదండ్రులే పెళ్ళిళ్ళకోసమని ఇన్ని అగచాట్లు పడడం ఎందుకు? ఇన్ని అగచాట్లుపడి పెళ్ళిళ్ళు చేస్తేమాత్రం అరిచేతిలో వైకుంఠం ఒరిగిపోతూంది గనకనా?

ఏదో వేలంవెర్రిగా ఆలోచించడం మూలాన్నే మనం ఇన్ని అగచాట్లు పడవలసి వస్తూంది

చూడగా చూడగా నామట్టుకు నాకీ స్వాతంత్ర్యమే మంచిమార్గమని తోచింది. మనసులో ఉన్నది కొస్తా దాచకుండా ధైర్యంగా రాశాను.

★

## పొద్దునే లేచి ఎవరి మొహం చూశానో!

[31 వ పేజీ తరువాయి]

ఆమె ఏంచెప్పిందో? . ఇప్పు డడిగిన తర్వాత - అతనికి స్పృహలోకివచ్చి — "అన్నా. తేలేదుసుమా" అని అన్నాడు.

"ఏం! డబ్బు తీసుకువెళ్లేక! అయినా నాకెందుకు తెస్తారు లెండి! గుమ్మం దాటగానే నేను ఒకర్తెని వున్నానని, మీకు జ్ఞాపకం వుంటుందా? ఎన్నడూ నోరు విడిచి, అడగనే అడగను అడిగితే ముచ్చట ఇలాతీరుతుంది నెల్లాళ్ళయింది, మీ కర్చులు మీకు తప్పకూడదు ఇంతకీ ఏమీ అడగనుకొబట్టి! మరోలాటిదయితే మీకు బావుండును "అని ఏకంగా ఒక్కసారి వల్లించింది కమల తనగోల, చెప్పేదో వినకండ

జరిగింది శాంతంగా చెబుదామను కున్నాడుగాని, ఇది విని కోపంరాక తప్పలేదు చంద్రంకి

"ఎందుకలా అరుస్తావు! చెప్పేది వినకండా!" అని అన్నాడు.

"వినక్కర్లేదు! నాకవసరంలేదు! మీ డబ్బు! మీఇష్టం నాకేం అధికారం వుందని! అడిగేందుకు? ఏదో చాకిరీ చేస్తున్నాగదా! ఇంత తిండి పడేస్తారు అదికొదంటే అలాగేపడివుంటాం! అంతకన్నా. ఏంచేయగలం! ఏమనడానికీ వీలా?" ఇలాగంది కమల.

"సోర్మయ్! ఎందుకలా వదలకండా, ఏమిటేమిటో కలిపించుగొని అంటావు ఆ డబ్బు నాపాలిటికి కొందరు తగిలితినేశారు తెద్దామనే అనుకున్నాను, ఆ డబ్బుకొస్త అయిపోయింది అదృష్టం అలావుంది కొంటాను—కొంచంఆలస్యం అయినంతమాత్రంలో . ఎంత ముట్టుకు వచ్చింది . ఛీ! వెధవముఖం — ఎవరిది చూశానో—లేచినదగ్గిర్నుండి ఒకదగ్గిరా శాంతంలేదు . మనస్థిమితంలేదు విసుగెత్తిపోతూంది . అని తలపట్టుగొని, మంచంమీంచిలేస్తూ అన్నాడు

కమల కొంచం భయపడి తగ్గిపోయింది—

"అవును! మీకు అలాగే వుంటుందినే నెవరిమొఖం చూశానో ఇవాళ లేవగానే-అని నేననుకుంటున్నాను! లేకపోతే లేవగానే కొత్తచీర తగలడిపోయింది ఇప్పుడిలా అనవసరంగా జట్టీ-నానామాటలు వచ్చాయి, తెస్తారని ఆశపడ్డది, తేలేదు ఒక్కొక్కరిమొహం లేవగానే చూస్తే ఇలా జరక్కతప్పదు పోనీలెండి ఇంక పూరుకోండి ఇక్కడితో . ఇకేం జరక్కుండా వుంటే, మీరు తెచ్చినంత!" అని కమల అనేసి పూరుకుంది ..

ఆమెకూడా ఆఖరికి తన మనసులోవున్న అనుమానాన్ని పైకి చెప్పేసి పూరుకుంది.

'నువ్వూ! అలాగే అనుకుంటున్నావా?' అని ఆశ్చర్యంతో కూలబడ్డాడు చంద్రం-అక్కడితో అందరూ ఆరోజుకి పడుకున్నారు తిరిగి ఉదయం లేవడానికి.

ఒకరినొకరు నూటిగా నువ్వంటే నువ్వు . అని చెప్పకోలేకపోయినా తమలో బాధిస్తున్న అనుమానాలని, లేక . పైవారికి వారివల్ల బాధపడుతున్నట్టు తెలియజెప్పాలన్న కాంక్షని మనసుల్లో వుంచుకోలేక ఏదో విధంగా మాటల్లో బయటకి వెల్లడించేశారు. కాని ఎవరికి వారికే తెలుసు ఎవరెవర్ని చూసుకున్నారో!

తార్కాణాలు అందుకు నిదర్శనంగా, జరుగుతున్నాయని భావించేరు అయితే . అది ఆముఖం చూసిన వేళావిశేషంవల్లనే జరుగుతున్నాయా? లేక, అలాటివి రోజూ జరుగుతున్నా .. కారణం, అనుమానం ఇది దీనినించే అన్న భావన .. మనసులో లేక, వాటిమీద గుర్తువుంచక పోడంచేత . తెలియడం లేదా? ఇవేళ ఆముఖం చూడబట్టే ఇవన్నీ జరగక తప్పడంలేదు అని ఊహిస్తూ అదే ప్రతి నిముషం నెమరు వేసుగుంటూండడంవల్ల ఏ చిన్న విషయం విరుద్ధంగా జరిగినా, అది అందువల్లే అని అనుమానించటం జరుగుతూంది యిది విచిత్రమయిన మానవమన స్తత్వం.

ఈవిధంగా ప్రతిఒక్కరూ ఎదుటి వారి వల్లే ఈనష్టాలన్ని కలిగాయని అనుకోడం ఎంత సహజమో, వారిని చూసిన ఎదుటివారు కూడా అలాగే అనుకోడం అంత సహజమూను అయితే నిజం ఏమిటి? అందరూఒకటే ఎవరిని చూసినా జరిగేది అంతే కదా? నిన్ను చూసి వాడు అనుకుంటే వాడిని చూసి నువ్వు అనుకుంటావు. అలా అనుకోడమేగాని కొంచం ఆలోచిస్తే . జరిగే విషయాలన్నిటికీ మన తెలివితక్కువే కారణంగాని, ఇలాటి నమ్మకాలేమీ కావేమో అనిపిస్తుంది కాని అలా అనుకోడాన్ని ఎవరూ వారించలేరు ,అదే మానవుల్లో లోపం. అంచేత ఎదురుగుండా పెద్ద అద్దం పెట్టుగొని లేవగానే మీ మొఖం మీరే చూసుకుంటూండండి! .

★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.